





మృతి చెందిన విద్యార్థి విష్ణు, యువకుడు నవీన్

కుంటలో పడి విద్యార్థి మృతి

◆ కాపాడబోయి మరో యువకుడు కూడా...

◆ కుందుర్పిలో విషాదం

అనంతపురం జిల్లా కుందుర్పిలో విషాధ ఘటన చోటు చేసుకుంది. పాఠశాలకు వెళ్లిన ఓ విద్యార్థి బహిర్భూమికి నీటికుంట వద్దకు వెళ్లి ప్రమాద వశాత్తు నీటిలో జారిపడ్డాడు. ఇది చూసిన మరో యువకుడు బాలున్ని కాపాడబోయి నీటిలో దిగాడు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయారు. కుందుర్పి మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ ఉన్నత పాఠశాలలో సజ్జల విష్ణు(11), కుందుర్పి గ్రామానికి చెందిన యువకుడు కంసాల నవీన్ (21)లు ఈ ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

వార్త మెయిన్‌లో

మోడీ నియంతృత్వ విధానాలతో నష్టం

◆ లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

◆ స్కీం వర్కర్లపై వేధింపులు ఆపకపోతే పోరాటమే

◆ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

◆ జిల్లా వ్యాప్తంగా కోర్కెల దినోత్సవం నిరసనలు



అనంతపురం కలెక్టరేట్ వద్దకు ప్రదర్శనగా వస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రెండు పర్యాయాలు స్వతహాగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి నేడు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అయితే గతంలో అనుసరించిన నియంతృత్వ విధానాలు, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం వీడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. సిఐటియు దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఆహ్వానితులుగా, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం పదేళ్ల పరిపాలనంతా ఏకపక్ష్యంగా సాగిందని, కార్మికులు, కర్షకుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేలా లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని, ఇది కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. 35 ఏళ్ల పాటు సేవలు అందించిన కార్మికులు, చిరుద్యోగులకు ఉద్యోగ విమరణ తర్వా జీవన భద్రతను దూరం చేసేలా లేబర్ కోడ్‌లు ఉన్నాయని విమర్శించారు. తక్షణమే లేబర్ కోడ్‌లు ఉప సంహరించి 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుచుకోవాలని, అలా కాదని వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికార పార్టీ నేతలు చిరుద్యోగులు, స్కీం వర్కర్లపై వేధింపులు, దాడులు, తొలగింపులకు పాల్పడడం తగదన్నారు. 20 ఏళ్లుగా పని చేస్తున్న వారిని తొలగించే అధికారం రాజకీయ నాయకులకు ఎలా వస్తుందన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తొలగింపులు జరిగితే ఎలా అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించి పూర్తిగా కట్టడి చేయాలన్నారు. ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలన్నారు. ఉద్యోగుల ఓట్లతోనే అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు. వారిని యథాతథంగా విధుల్లో కొనసాగించాలని లేనిచో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఎఓను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, నగర కార్యదర్శులు ముర్తుజా, వెంకటనారాయణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటిఎం.నాగరాజు, తిరుమలేసు, ఆదినారాయణ, ఎర్రిస్వామి, లక్ష్మినరసమ్మ, అంజి, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, బాలాజీ నాయక్, మెడికల్ రెప్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతి, మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు సరస్వతి, శ్రీరామిరెడ్డి కార్మికుల యూనియన్ రాము, సోము, శ్రీసత్యసాయి కార్మికుల యూనియన్ నాయకులు శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, ఐఎంఎల్ డిపో హమాలీ యూనియన్ నాయకులు తిరుపాల్, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ నాయకులు సుభహాన్, కిష్ట, భగత్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆది, ఆజాం, శివ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ కార్మికుల సంఘం నాగరాజు, విఓఏల సంఘం నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునపల్లిలో విషాదం

◆ 9నెలల కూతురితో సహా తల్లి ఆత్మహత్య

◆ ఘటనపై భిన్నవాదనలు



కూతురితో మమత శాంత కుమార్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం మండల పరిధిలోని మల్లికార్జునపల్లి గ్రామంలో బుధవారం ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. తన 9 నెలల కూతురిని నీటితొట్టెలో వేసి ఓ తల్లి తానూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. వీరి మృతికి రాజకీయ కోణం ఒక కారణంగా కాగా, మరో వైపు మహిళ అనారోగ్య సమస్యలు అన్న వాదనలు విన్పిస్తున్నాయి. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కళ్యాణదుర్గం మండలం మల్లికార్జున పల్లి గ్రామానికి చెందిన శాంతకుమార్ మమత(25)లకు నాలుగేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి మొదటి కుమార్తె మూడేళ్ల లాస్య ఉంది. ప్రస్తుతం ఈ చిన్నారి వారి అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. రెండో సంతానంగా మరో ఆడపిల్ల ఉంది. ప్రస్తుతం ఈ చిన్నారికి తొమ్మిది నెలలు. ఈ చిన్నారి తల్లిదండ్రుల వద్దనే ఉంటోంది. శాంతకుమార్ కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గ్రామంలో వైసిపి కార్యకర్తగా ఇతనికి పేరుంది. రెండు రోజుల క్రితం గ్రామంలో టిడిపి, వైసిపి వర్గీల మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో తన భర్త శాంత కుమార్‌పై కేసు నమోదు అవుతుందనే ప్రచారంలో గ్రామంలో కొనసాగింది. దీంతో భార్య మమత తీవ్ర ఆందోళనకు లోనైంది. తన భర్తను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అన్న ఆందోళనతోనే బుధవారం ఉదయం ఆమె తన ఇంట్లోని స్నానపు గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అంతకు ముందు తన తొమ్మిదినెలల చిన్నారిని నీటి తొట్టెలో పడిసినట్లు తెలుస్తోంది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. మధ్యాహ్నం సమయంలో కూలి పనులు ముగించుకుని ఇంటికొచ్చిన శాంతకుమార్‌కు భార్య, కూతురు కన్పించకపోవడంతో వెతికాడు. స్నానపు గదిలో చూడగా ఉరికి వేలాడుతూ భార్య కన్పించింది. నీటి తొట్టెలో విగతజీవిగా కూతురు కన్పించింది. దీంతో అతను కన్నీరుమున్నీరు అయ్యారు. తల్లీకుమార్తె మృతికి టిడిపి నేతల బెదిరింపులే కారణం అని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా మమత అనారోగ్య సమస్యల వల్ల కూడా ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. అన్ని కోణాల్లో ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హరినాథ్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అధికార దాహంతోనే తల్లీకూతురు మృతి

వైసిపి నాయకుడు ఉమామహేశ్వర నాయుడు

ఇటీవల అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి నాయకులు అధికార దాహంతోనే మల్లికార్జునపల్లి గ్రామంలో తల్లీకూతుళ్ల మృతి ఘటన చోటు చేసుకుందని వైసిపి నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తెలిపారు. తల్లీకూతుళ్ల ఆత్మహత్య విషయం తెలుసుకున్న ఆయన కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణదుర్గం మండలం మల్లికార్జున పల్లి గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరులు గోళ్ల శాంతకుమార్‌పై టిడిపి నాయకులు అక్రమ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం వల్లనే భయంతో అతని భార్య మమత తన ఎనిమిది నెలల పాపను నీటి తొట్టిలోకి వేసి ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. టిడిపి నాయకులు పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అక్రమ కేసులతో కార్యకర్తలను వేధించాలని చూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, తలారి సత్యప్ప, అంజినేయులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఉమామహేశ్వనాయుడు

ఏటా జెఎన్‌టియు పూర్వవిద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి- అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఇక నుంచి ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా నిర్వహిస్తామని అధ్యక్షుడు ఎస్‌వి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం నాడు అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో కళాశాల పూర్వ విద్యార్థుల మేనేజ్ మెంట్ కమిటీ మీటింగ్ ప్రెసిడెంట్, జెఎన్‌టియు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్‌వి. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ ప్రెసిడెంట్ ఆచార్య వి.శంకర్, జాయింట్ సెక్రటరీ వి.రఘునాథ రెడ్డి , ట్రెజరర్ ఆచార్య సి.శోభా బిందు , ఎక్స్ అఫిషియో ఆచార్య పి.సుజాత, బి.అజిత, తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఈ ఏడాది జులై 20న కళాశాల ఆడిటోరియంలో జరిపేలా నిర్ణయం తీసుకున్నారు. నందు జరుపుటకు మేనేజ్మెంట్ కమిటీ నిశ్చయించినారు.

ముగిసిన టీచ్ టూల్ శిక్షణ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు నిర్వహించిన టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. సమగ్ర శిక్షా అభియాన్ ఏపీవోలు చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలో రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన శిక్షణకు మాస్టర్ ట్రైనర్‌గా బాబ్జీ నాయక్ వ్యవహరించారు. తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునేలా విద్యా బోధన చేసేందుకు దోహదపడే శిక్షణ ఇచ్చినట్లు మాస్టర్ ట్రైనర్ బాబ్జీ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్‌లు నరహరి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే జనాభా నియంత్రణ


ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మూడు దశల్లో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి తెలిపారు. జనాభా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఏర్పాటుచేసిన పోస్టర్లను బుధవారం ఆమె స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయం లో విడుదల చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని సంతోషమైన జీవితాన్ని గడపడానికి జనాభా నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కీలక మార్గదర్శకాలు తీసుకొచ్చాయన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం మూడు దశలుగా నిర్వహించనున్నారు. మొదటి దశ జూన్ 1 నుంచి 20 వరకూ, రెండవ దశ జూన్ 27 నుంచి జులై 10 వరకూ, మూడో దశ జులై 11 నుంచి 24 వరకూ కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, త్యాగరాజు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విజయోత్సవ ప్రత్యేక సంచికను బుధవారం నాడు రోడ్లు భవనాలు శాఖ అతిథిగహంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివద్ధి సాధించాలని ఆకాక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమములో ప్రజాశక్తి అనంతపురం ఎడిషన మేనేజర్ ఎన్. వేణుగోపాల్, ప్రజాశక్తి పాత్రికేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

అవినీతిపైనే చర్చ..!

◆ వాదనలు, ప్రతివాదనలతో కార్పొరేషన్ సమావేశం

◆ గత మూడేళ్లలో అవినీతి పాలన : ఎమ్మెల్యే

◆ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన మేయర్

◆ సెంట్రల్ పార్కు ఆక్రమణలపై వాడీవేడి చర్చ



సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం వాడీవేడిగా జరిగింది. గత సమావేశాల్లో సభ్యులందరూ వైసిపి వారే ఉండగా, ఈ సారి టిడిపి ఎమ్మెల్యే, ఎంపీలు ఎక్స్ అఫిషియో సభ్యులుగా కార్పొరేషన్‌లో అడుగు పెట్టారు. దీంతో గత పాలనలో జరిగిన అవినీతిపై చర్చ నడిచింది. వీరికి తోడు వైసిపి స్వపక్ష కార్పొరేటర్లు సైతం అవినీతి అంశంపై చర్చకు పట్టుబట్టడం గమనార్హం. సెంట్రల్ పార్కు స్థలం ఆక్రమణ, కంపోస్టు యార్డు తదితర వాటిలో అవినీతి జరిగిదంటూ సమావేశం దృష్టికి వచ్చాయి. ఈ నేపథ్యంలో సమావేశంలో వాదప్రతివాదనలు జరిగాయి.

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక తొలిసారిగా అనంతపురో కార్పొరేషన్ సమావేశాన్ని బుధవారం ఉదయం మేయర్ వసీం సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణలు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో కంపోస్టు యార్డు, పారిశుధ్య కార్మికుల పనిముట్లు, బ్లీచింగ్, సున్నం తదితర వాటి కొనుగోలులో జరిగిన అవినీతి కొందరు కార్పొరేటర్లు ప్రశ్నలు సంధించారు. సభ ప్రారంభం నుంచి ముగిసే వరకు డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్ రెడ్డి, వాసంతి, కార్పొరేటర్ సైపుల్లా, అబూసలేహాలు ఈ అవినీతి అంశంపై చర్చకు పట్టుబట్టారు. ఇదే సమయంలో కార్పొరేటర్ నరసింహులు అభివృద్ధిపై చర్చ జరపాలని పట్టుబట్టారు. వర్కర్లను మేస్త్రీలుగా, మేస్త్రీలను శానిటరీ ఇన్స్‌పెక్టర్లగా నియమించడంలో తెర వెనుక మంత్రాంగం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయన్నారు. దీనిపై కమిషనర్ మేఘస్వరూప్ స్పష్టత ఇవ్వాలని పలువురు కార్పొరేటర్లు పట్టుబట్టారు. కాగా ఈ విషయంపై కమిషనర్, హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి నుంచి సమాధానం కరువైంది. కంపోస్ట్‌యార్డు అవినీతి అంశంపై ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్ రెడ్డి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీనికి డిప్యూటీ మేయర్ విజయభాస్కర్ రెడ్డి స్పందించి అందులో జరిగిన అవినీతిని బహిర్గతం చేయాలంటూ పట్టుబట్టారు. ఈ విషయంపైన కూడా అధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన వివరణ అందలేదు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం అన్యాక్రాంతం అవుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టడం లేదంటూ ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ నాగమణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శిరీషకు ఫోన్ ద్వారా తెలియజేయగా, అంతా సరిగానే జరుగుతున్నాయంటూ ఆమె సమాధానం ఇచ్చి ఫోన్ పెట్టేశారన్నారు. ఇది చూస్తుంటే అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం అవుతోందని కార్పొరేటర్ నాగమణి సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ విషయాలపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల వైసిపి పాలనలో అవినీతిపైనే సమావేశంలో చర్చ సాగిస్తున్నారన్నారు. ఈ వాఖ్యలపై మేయర్ మహమ్మద్ వసీం సలీం అభ్యంతరం వ్యక్తం చేశారు. రికార్డుల పరంగా చూస్తే చేసిన పనులకు మాత్రమే కంపోస్ట్ యార్డులో బిల్లులు మంజూరయ్యాయని తెలిపారు. గడిచిన మూడేళ్లలో ఎలాంటి అవినీతీ జరగలేదని చెప్పుకొచ్చారు. దీనిపై ఎవరితో అయినా విచారణ చేయించుకోవచ్చన్నారు.

సెంట్రల్ పార్కు ఆక్రమణలపై చర్చ

సమావేశంలో సెంట్రల్ పార్కు ఆక్రమణలపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ స్థలం ఎకరా కనిపించడం లేదంటూ అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిప్రసాద్ కౌన్సిల్ సమావేశంలో తెలియజేశారు. పార్క్ స్థలం 6.96 ఎకరాలు ఉండగా, అందులో ఒక ఎకరాకు సంబంధించి రికార్డుల్లో వివరాలు కన్పించడం లేదన్నారు. దీనిపై కార్పొరేటర్లు మూకుమ్మడిగా లేచి అసిస్టెంట్ సిటీ ప్లానర్ వివరణపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ఎకరా స్థలం కనబడటం లేదంటూ అధికారి వివరణ ఇవ్వడం ఏమిటన్నారు. పార్క్ స్థలాన్ని ఎవరైనా ఎత్తుకు పోయారంటూ ఎద్దేవా చేశారు. ఇది కబ్జా కోరల్లో ఉందా అన్న వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ల ప్రశ్నలతో అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరి ప్రసాద్ నీళ్లు నములుతూ మౌనంగా ఉండిపోయారు.

ఆక్రమణలు ఉంటే కూల్చివేయండి : ఎమ్మెల్యే

సెంట్రల్ పార్కు స్థలం ఆక్రమణలపై ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడారు. సెంట్రల్ పార్క్ స్థలంలో నిర్మించిన భవనాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. ఆక్రమణలను గుర్తించి వివరాలు సిద్ధం చేయాలన్నారు. ఆక్రమణలు అని తేలిస్తే ఆ భవనాలను కూలగొడుదామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నగరాన్ని స్మార్ట్ సిటీగా చేయాలంటే ఆక్రమణలు తొలగింపు తప్పదన్నారు. అక్రమ కట్టడాలు కూల్చివేత తదితర చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. అక్రమ నిర్మాణదారులు అందరికీ నోటీసులు ఇవ్వాలన్నారు. కమిషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ రహదారులను ఆక్రమించిన నిర్మాణాలపై నివేదిక తయారు చేసిన 24 గంటల్లో కూల్చివేత చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హెచ్చరించారు. బుధవారం నాడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశాన్ని ఎంపిపి దాసరి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో తాగునీరు, విద్య, వైద్యం, పారిశుధ్యం, తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కొందరి నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలా కాకుండా అందరూ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధిపేనా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుద్ధ నీటికేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ ఎంఇఓకు తెలియజేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటి నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అధికారులు వారివారి శాఖల పరిధిలో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్, తహశీల్దార్ హనుమాన్ నాయక్, ఎంపీడీవో శోభ, సిఐ వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ దామోదరమ్మ ఆర్‌బ్ల్యూఎస్ ఇంజినీర్ జనార్ధన్ ఎంఇఓలు నవీద, లింగానాయక్, పశు వైద్యాధికారి పెద్దన్న, బుక్కరాయసముద్రం సర్పంచి పార్వతి, పసలూరు సర్పంచి కల్పనా వెంకటశివారెడ్డి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపి హత్యా రాజకీయాలు : కాలవ

రాయదుర్గం రూరల్ : ఆధిపత్యం నిరూపించుకోవడం కోసం వైసిపి నాయకులు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మెచ్చిరి టిడిపి నాయకుడు ఆదెప్పను వైసిపి నాయకులు దారుణంగా హత మార్చడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. హంతకులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఆదెప్ప కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నిందితులను శిక్షించాలి

ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తనయుడు భరత్‌తో పాటు రాయదుర్గం, డి.హీరేహాళ్ మండల కన్వీనర్లు హనుమంతు, హనుమంతరెడ్డి బుధవారం ఆదెప్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆదెప్పను హత్య చేసిన వారిని అరెస్టు చేసి కఠికంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఆదెప్ప అంత్యక్రియల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు పాల్గొని మృతదేహంపై టిడిపి జెండా కప్పి నివాళు లర్పించారు.

రైల్వే సరిహద్దులో అడ్డుగోడను తొలగించాలి

డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని రైల్వే సరిహద్దు ప్రాంతాల్లో రహదారుల మూసివేతను నిరసిస్తూ బుధవారం సిపిఎం అనుబంధ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ, పట్టణ పౌరుల సంఘాల ఆధ్వర్యలో డిఆర్‌ఎం కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణ పౌరుల సంక్షేమ సంఘం కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, ఐద్వా మహిళా సంఘం అధ్యక్షులు బి.జ్యోతి, కార్యదర్శి రంగమ్మ మాట్లాడుతూ రైల్వే అధికారులు పాత దారులను మూసివేసి అడ్డ గోడలు నిర్మించడం వల్ల బెంచ్ కొట్టాల, మస్తాన్ పేట, భాగ్యనగర్, ప్రశాంతి నగర్ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. రైల్వే ఉన్నతాధికారుల హామీతో వారు ఆందోళన విరమించారు. ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, నాయకులు దాసరి శ్రీనివాసులు, తిమ్మప్ప, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు జగ్గిలి రమేష్, పట్టణ కార్యదర్శి రాము నాయక్, ఆవాజ్ నాయకులు అబ్దుల్లా, షాషా, మస్తాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు వైటి. చెరువు రమేష్, వెంకీ, చందు, అబ్దుల్లా, హుస్సేన్, సుధీప్, మస్తాన్ పేట ప్రాంతవాసులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రైల్వే అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్లకు వినతులు



గుంతకల్లు, ఉరవకొండలో తహశీల్దార్లకు వినతిపత్రాలు ఇస్తున్న సిఐటియు నాయకులు, అంగన్వాడీ సిబ్బంది

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

అఖిల భారత కోర్కెల దినం పురస్కరించుకొని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలపై ఆయాలు, టీచర్లు డిప్యూటీ తహశీల్దార్ సువర్ణకు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి కసాపురం రమేష్ అంగన్వాడీల సమస్యలను ఏకరువు పెట్టారు. ఐసిడిఎస్‌కు నిధులు, బడ్జెట్ పెంపు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, పెన్షన్, ఐఎఫ్ఐ, గ్రాట్యుటీ అమలు, కనీస వేతనం రూ. 26వేలు, సమ్మె కాలంలో అంగీకరించిన అంశాలకు జీవో విడుదల, అంగన్వాడీ ప్రీ స్కూల్ బలోపేతం, ఐదేళ్ల లోపు పిల్లల ప్రయివేట్ కాన్వెంట్లకు వెళ్లకుండా సర్క్యులర్, 4 లేబర్ కోడ్‌ల రద్దు, ఐసిడిఎస్, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంగన్వాడీ మండల అధ్యక్షురాలు గంగా, రేష్మ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, పార్టీ కార్యకర్తలు అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు లీడర్స్, మండల యూనియన్ నాయకులు అంగన్వాడీ వర్కర్లతో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తహశీల్దార్ ఈశ్వరయ్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు తిప్పేరమ్మ, సుజాత, వరలక్ష్మి, బ్రహ్మసముద్రం సెక్టార్ లీడర్లు సత్యమ్మ, సుజాత, వేపులపర్తి సెక్టార్ లీడర్లు సుజాత, అనిత, సంతోష, త్రివేణి, లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్పల : కోర్కెల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీల కోర్కెల తీర్మానం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణకు అంగన్వాడీల వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నార్పల ప్రాజెక్టు లీడర్ దొక్కా శ్రీదేవి, మండల యూనియన్ లీడర్ రామాంజనమ్మ, సెక్టార్ లీడర్లు రేణుక, కళావతి, సుజాత, వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరు : అంగన్వాడీలపై వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్ కుమార్‌కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి, మండల అధ్యక్షురాలు వై.జయలలిత, శశికళ, అనంతలక్ష్మి రమాదేవి, నాయకులు బి.భాస్కర్‌రెడ్డి, నాగభూషణ్, వెంకట్‌చౌదరి, టి.పెద్దయ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

వజ్రకరూరు : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి విజయ డిమాండ్ చేవారు. ఈ మేరకు విడపనకల్లులో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయా సమస్యల సాధనకై భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చెన్నరాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పామిడి : అంగన్వాడీలు తమ హక్కుల సాధనకై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ మాట్లాడుతూ వారి డిమాండ్లను వినిపించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రాయదుర్గం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చిట్టిబాబుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాయదుర్గం మండల శాఖ అధ్యక్షులు రాధా, కార్యకర్తలు ఉలిగమ్మ, రుద్రమ్మ, శోభారాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

శింగనమల : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని అంగన్వాడీ సిబ్బంది తహశీల్దార్ శోభన్ బాబుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో శింగనమల ప్రాజెక్టు మండలం అంగన్వాడీ కార్యకర్తలు, ప్రాజెక్ట్ లీడర్లు రమణమ్మ, భారతి, రత్నమ్మ, ప్రమీల, సెక్టార్ లీడర్లు నాగేశ్వరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ధర్నా చేపట్టి తహశీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ లీడర్లు జ్యోతిలత, గోవిందమ్మ, టీచర్లు అనుపమ, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : అర్హత కలిగిన అంగన్వాడీ వర్కర్స్ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, తదితర సమస్యలపై అంగన్వాడీలు తహశీల్దార్ హరినాథ్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉరవకొండ ప్రాజెక్టు లీడర్ కె.సత్యవతి, సెక్టార్ లీడర్ తిలోత్తమ, వరలక్ష్మి, రాధా, వర్కర్స్ పాల్గొన్నారు.

గుమ్మగట్ట : అంగన్వాడీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కారం కోసం తహశీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల లీడర్లు చంద్రకళ, రాధిక, రుద్రమ్మ, మల్లక్క, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని 60 కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు లావణ్య, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎక్స్‌అఫిషియో సభ్యునిగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం

అనంతపురం కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్‌లో బుధవారం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటే శ్వర ప్రసాద్ ఎక్స్‌అఫిసియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక కౌన్సిల్ హాలులో బుధవారం జరిగిన బడ్జెట్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే చేత మున్సిపల్ కార్పొరేషన్ ఎక్స్‌అఫిసియో సభ్యునిగా నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్పొరేషన్ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు ప్రమాణ పత్రం పై ఎమ్మెల్యే చేత సంతకాలు చేయించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు మేయర్ మహమ్మద్ వసీంతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఎంపీ, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ అధికార యంత్రాంగం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ మేఘ స్వరూప్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, ఉద్యానవన శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీప్రసన్న, అదనపు కమిషనర్ హరిబాబు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, కార్పొరేటర్లు ఉన్నారు.

మాజీ ఎంపీ సైపుల్లాను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

మాజీ ఎంపీ(రాజ్యసభ సభ్యులు) సైపుల్లాను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే బుధవారం సైపుల్లా నివాసానికి వెళ్లగా టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు జకీవుల్లా కుటుంబ సభ్యులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన దగ్గుపాటిని సైపుల్లా అభినందించారు. సైపుల్లా ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. అనంతరం సైపుల్లా కుటుంబ సభ్యులతో కలిసి అంతా సహపంక్తి భోజనాలు చేశారు.

గ్రంథాలయాల సెస్ బకాయిలు చెల్లించాలి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలోని గ్రంథాలయాలకు రావాల్సిన సెస్ బకాయిలు తక్షణమే చెల్లించేలా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు ఆమె బుధవారం గ్రంథాలయాల సెస్ బకాయిలపై జిల్లాలోని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తక్షణమే బకాయిలు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సూచించారు.

ఆలయ భూముల వేలం వాయిదా

వజ్రకరూరు : మండలంలోని పొట్టిపాడు గ్రామంలో వెలసిన సుంకలమ్మదేవి ఆలయానికి సంబంధించిన 30.67 ఎకరాల భూమికి బుధవారం వేలం పాట నిర్వహించారు. ఆ భూమిలో 40 ఏళ్ల నుంచి అదే గ్రామానికి చెందిన ఎస్సీ(మాదిగ) కులానికి చెందిన 15 మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం చేసుకుంటున్నారు. సాగులో ఉన్న కౌలు రైతులు మాట్లాడుతూ వేలంలో పాడి భూమిని దక్కించుకునే స్తోమత తమకు లేదని, కావున తమకే ఆలయ భూములు ఇచ్చి ఆదుకోవాలని దేవాలయ అధికారికి విన్నవించారు. ఈ సమయంలో అధికారులు, రైతులకు మధ్య వాదనలు జరిగాయి. దీంతో పోలీసులు కలుగజేసుకుని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. చివరకు వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు, కౌలు రైతుల విన్నపాన్ని దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌలు రైతులు సుంకన్న, తాయన్న, లాలస్వామి, గోవిందు, ఎర్రిస్వామి, శంకర, తిరుపాలు, తిప్పన్న, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తపాలా సేవలను విస్తృతం చేయాలి

శింగనమల : తపాలా సేవలను విస్తరింపజేయాలని జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ గుంపు స్వామి, ఎఎస్పీ గుంతకల్లు సబ్ డివిజన్ విజయ్ కుమార్ సూచించారు. వారు బుధవారం మండలం లోని తరిమెల తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తపాలా సేవలను విస్తరింపజేయాలని, అందులో భాగంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై ప్రజలకు విపస్తృతంగా అవగాహన కల్పించి భాగస్వా మ్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తరిమెల ఎస్ఓ పోస్టల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

సెల్ టవర్ మరోచోటికి మార్చాలని వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని దుగ్గిలమ్మ ఆలయ సమీపంలో నిర్మించ తలపెట్టిన ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానికులు మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్‌కు విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి బి.ఎం నాదల్, టిడిపి వార్డు ఇన్‌ఛార్జి కొలిమి కరెన్న, శ్రీనివాసులు, నాగరాజు, మల్లి, మంజునాథ, తదితరులు బుధవారం కమిషనర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ దుగ్గిలమ్మ ఆలయ ప్రాంతం తరచూ ముంపునకు గువవుతోందని, ఇక్కడ భూమి చాలా వదులుగా ఉంటుందని ఇటువంటి చోట టవర్ ఏర్పాటు చేయడం ప్రమాదానికి కారణం అవుతుందన్నారు. కావున టవర్‌ను ఇక్కడ కాకుండా మరోచోటికి మార్చాలని వారు కోరారు.

నేరాలు ఘోరాలు

ద్విచక్ర వాహనం దగ్ధం

పెద్దవడుగూరు : మండలంలోని చింతలచెరువులో టిడిపి యువ నేత రాము ద్విచక్ర వాహనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌త దగ్ధమైంది. రాము తన వాహనాన్ని ఇంటి ముందు ఉంచి నిద్రిస్తున్న సమయంలో చిన్నపాటి వర్షం కురిసింది. ఆ సమయంలో విద్యుత్తు తీగల కిందనే వాహనం ఉంచడం వల్ల షార్ట సర్క్యూట్ జరిగి వాహనంపై ఒక్కసారి మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే సగం పూర్తిగా కాలిపోయింది. విషయాన్ని ఎస్ఐ చిన్నరెడ్డప్ప దృష్టికి తీసుకెళ్లగా ఆయన గ్రామానికి వెళ్లి పరిశీలించి, విద్యుత్ తీగల కింద వాహనం ఉన్నందునే దగ్ధమైనట్లు నిర్ధారించారు. బాధితుడు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి బంకు..

పెద్దపప్పూరు : మండలంలోని చాగల్లు ప్రాజెక్టు సమీపంలో శివాలయం పక్కన ఉన్న బంకులో బుధవారం సిలిండర్ పేలి దగ్ధమైంది. వివ రాలు.. బంకు యజమాని మహబూబ్ బాషా టీ చేస్తుండగా మంటలు చెలరేగ డంతో బయటికి పరుగులు తీశాడు. దీంతో గ్యాస్ సిలిండర్ పేలి బంకు పూర్తిగా దగ్ధం కావడంతో రూ. 50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఎంపీని కలిసిన డేగల కృష్ణమూర్తి

శింగనమల : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు ఇస్మాయిల్, ప్రతాప్‌నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం ఉమ్మడి అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించారు. సర్పంచుల నిధుల మంజూరుకి సహకరించాలని వారు ఎంపీని కోరారు.

'కృష్ణా' యాజమాన్యం బోర్డు ఏర్పాటుకు తీర్మానం అభినందనీయం

తాడిపత్రి : కృష్ణానది యాజమాన్యం బోర్డును రాయలసీమ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని అనంతపురం జిల్లా జెడ్పీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అన్ని రాజకీయ పార్టీల సభ్యులకు రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కృష్ణానది యాజమాన్యం బోర్డును రాయలసీమ ప్రాంతానికి తరలించాలని కోరుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు జడ్పీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టడం, హిందూపురం ఎంపీ బికె.పార్థసారధి బలపరచగా వైసిపి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న అన్ని జిల్లాల జడ్పీ సమావేశాల్లో ఇలా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆయన రాజకీయ పార్టీల రాయలసీమ ప్రజాప్రతినిధులను కోరారు.

మొక్కల పెంపకంతో కాలుష్య నివారణ

కళ్యాణదుర్గం : మొక్కలు పెంచడం ద్వారా భావితరాలకు మంచి చేసినవారమవుతామని ఎంపీడీవో సాల్మన్, సర్పంచి శోభారాణి పేర్కొన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా బుధవారం వారు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి ఇంటింటా మొక్కలు నాటాలని తెలిపారు. ప్రతి పౌరుడు ఒక మొక్క నాటితే భవిష్యత్తులో ఆ గ్రామం వనంగా మారుతుందన్నారు. తద్వారా వాతావరణ కాలుష్యం నివారణతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పాటవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశులు, రంగారెడ్డి, మల్లికార్జున, మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

డయేరియాను అరికడదాం

రాయదుర్గం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ డయేరియాను అరికడదామని సామాజిక కార్యకర్త, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి బిఎం.నాదల్ సూచించారు. ఇటీవల కాలంలో తరచూ డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో డయేరియా నిర్మూలన అధికారి రాంప్రసాద్, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు 17వ ఎన్నికల వార్డులో ప్రజలకు డయేరియాపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు కలరా, డెంగీ, మలేరియా, డయేరియా, తదితర వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమలను నిర్మూలించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి గుంటల్లో దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని సూచించారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో 'జనంలోకి మనం'

పుట్లూరు : పోస్టల్ ఐపిఒ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 'జనంలోకి మనం' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పోస్టల్ ఉన్న పథకాల గురించి ఐపిఒ రమేష్‌రెడ్డి, ఎస్పీఎం రామాంజనేయులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సబ్ పోస్టాఫీసు పోస్ట్ మాస్టర్, పోస్టల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీర్లచావిడిలో కొలువుదీరిన కుళ్లాయిస్వామి

గూగూడులో పెరిగిన భక్తుల తాకిడి

ప్రజాశక్తి-నార్పల



నార్పలలో కొలువుదీరిన పీర్లు

మండలంలోని గూగూడు గ్రామంలో జరుగుతున్న కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కుళ్లాయి స్వామి పీరును బుధవారం చావిడిలో కొలువుదీర్చారు. స్వామి దర్శనం కోసం గూగూడు గ్రామంలో భక్తుల తాకిడి మొదలైంది. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన చిన్న సరిగెత్తు ఈ నెల 14వ తేదీ(ఆదివారం), 16న పెద్ద సరిగెత్తు, 17 తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, అదే రోజు సాయం త్రం జలధి, 19 రాత్రి కుళ్లాయి స్వామి చివరి దర్శనం ఉంటుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామం మొత్తం దుకాణాలు వెలిసాయి. శని,ఆదివారాల్లో భక్తుల రద్దీ ఎక్కువ ఉండవచ్చునని, అందుకు తగ్గట్టు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ రాముడు, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఈఓ శోభ తెలిపారు.

నాయనపల్లిలో గ్రామసభ

నార్పల : మండలంలోని నాయనపల్లి గ్రామంలో బుధవారం ఎంపీడీవో రాముడు ఆధ్వర్యంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు గ్రామస్తులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. అనంతపురం -తాడిపత్రి నేషనల్ హైవే రోడ్డు పనుల్లో భాగంగా ముచ్చుకోట అటవీ ప్రాంతంలో గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైతుల సాగు భూములు ఉన్నాయా అనే అంశంపై గ్రామస్తులతో విచారించారు. సాగు భూములు లేవని, అయితే ఈ హైవే నిర్మాణం వల్ల సచివాలయం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, పలు నివాస గృహాలు కోల్పోతున్నాయని న్యాయం చేయాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. స్పందించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ మీ వినతులను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామసభలో సర్పంచి మల్లీశ్వరి, ఈఓఆర్‌డి శైలజారాణి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం


వజ్రకరూరు : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఉరవకొండ ఎంఇఒ ఈశ్వరప్ప, మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. వారు మాట్లా డుతూ మొక్కలు నాటి సంక్షించడం వల్ల జీవకోటి మనుగడకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వాతావరణం కాలుష్యం కాకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం సురక్షితం

వజ్రకరూరు : గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయిం చుకోవాలని వైద్యాధికారులు శ్రీకాంత్‌బాబు, జయకుమార్ సూచించారు. విడపనకల్ మండలంలోని పెద్ద కొట్టాలపల్లి పిహెచ్‌సిలో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వారు ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, జననీ శిశు సురక్ష గురించి వివరించారు. అలాగే 40 మంది గర్భిణులకు రక్త పరీక్షలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో అందజేసే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బావికాటి రంగప్ప, లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్టు సహకారంతో గర్భిణులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ తిరుపాల్ నాయక్, సూపర్వైజర్ పద్మకుమారి, కుతుబుద్దీన్, ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడండి

పామిడి : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పంచాయతీకి చెందిన స్థలాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం సిపిఎం, సిపిఐ, మాదిగ ఐక్య సమాజ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్‌కు వినతి పత్రం ఇచ్చారు. సిపిఎం నాయకులు అనిమిరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రహీం, మాదిగ ఐక్య సమాజ్ వ్యవస్థాపకులు వంక రాజు కాల్వ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి ఎంసి.సుంకన్న, సీనియర్ జర్నలిస్టు కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీకి చెందిన 71 సెంట్ల మిగులు స్థలం ఉందని, సర్వే చేయించి, హద్దులు ఏర్పాటు చేసి పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగరాజు, చౌడప్ప, శ్రీనివాసులు, బాషా పాల్గొన్నారు.



పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

చట్టాలపై అవగాహన అవసరం

పెద్దపప్పూరు : బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ పిడి శ్రీదేవి సూచించారు. జూటూ రు కెజిబివిలో బుధవారం బాల బాలికల చట్టాలపై పిడి శ్రీదేవి, డిసిపిఒ మంజునాథ , సిడిపిఒ సాజిదా బేగం, ఎంపీడీవో కవిత, తహశీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాలికలు సమాజంలో జరిగే ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. డాక్టర్ తేజశ్విని మాట్లాడుతూ ప్రస్తుతం డయేరియా ప్రబలుతుందని, కావున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చివరగా కెజిబివి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఇఒ కాశప్ప, ఓబుళపతి, ఎఎస్ఎ మహదేవ్, హెల్త్ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్లు నారాయణమ్మ, రామలక్ష్మి, దస్తగిరి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వినతి



తహశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రం ఇస్తున్న పేదలు

రాయదుర్గం : ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణ శివారులోని బొంత డేరాలు, టెంట్లలో నివసిస్తున్న బేడ బుడగ జంగం సామాజిక వర్గ ప్రజలు తహశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రం ఇచ్చారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాయదుర్గం తాలూకా అధ్యక్షులు నాగయ్య, జమ్మన్న, పెద్ద బాలయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ టెంట్లు వేసుకొని నివసిస్తున్న పేదలకు ఇంతవర కూ ఇళ్ల పట్టాలు కానీ స్థలాలు కానీ ఇవ్వలేదన్నారు. వర్షాలు వస్తే టెంట్లు, డేరాలు తడిచి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందన్నారు. తరచూ ఎలుకలు, విషపురుగుల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైసిపి కార్యకర్తలకు ఆర్థిక సాయం

అనంతపురం : దాడిలో గాయపడిన ఉరవకొండకు చెందిన వైసిపి కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఆ మొత్తాన్ని బుధవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య బాధితులు ఉరవకొండ ఉప సర్పంచి వన్నప్ప, వేమన్న, శ్రీకాంత్‌లకు రూ. 50 వేల చొప్పున చెక్కు అందజేశారు.

టిడిపి కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం

పామిడి : స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సమావేశం నిర్వహించారు. 17వ వార్డు టిడిపి నాయకులు ఎమ్మెల్యేతో పాటు పామిడి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానించారు. అలాగే వారి చేత పేద విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు అందజేశారు. కార్యక్ర మంలో నాయకులు ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవ కుమార్, ఆర్ఆర్.రమేష్, లక్ష్మీకాంతమ్మ, వడ్డే శివ, బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్, జనసేన మండల అధ్యక్షులు ధను, ఆవుల శివ, పురుషోత్తం, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా చేయండి

గుత్తి : పట్టణంలోని దాసరికాలనీకి తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ బుధవా రం ఆ కాలనీ మహిళలు మున్సిపల్ కార్యాలయంలో డిఈ హేమచంద్రకు విన్నవించారు. వారు మాట్లాడుతూ 20 రోజులుగా కొళాయిల ద్వారా తాగునీరు రావడం లేదని, ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ డిఇ హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు.

పాఠశాలకు బీరువా వితరణ

గుత్తి : మండలంలోని బేతాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు బుధవారం ప్రొద్దుటూరుకు చెందిన దాత పి.మనోహర్ బీరువాను అందజేశారు. సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న పి.మనోహర్ తన కుమార్తె పి.జ్యోతిక పుట్టినరోజు సందర్భంగా రూ. 16 వేలు విలువ చేసే బీరువాను హెచ్ఎం మహాలక్ష్మికి అందజేశారు. అలాగే ఉపాధ్యాయులు నరేంద్రగౌడ్, నిరుపమ 11 కుర్చీలను విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళపతి, సులోచన, సాధన, శివప్రసాద్, రవీంద్రనాథ్‌రెడ్డి, సుజాత, చంద్రకళ, నిరుపమ, రామకృష్ణయ్య, రత్నకుమారి, మాదన్న తదితరులు పాల్గొన్నారు.